

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 3 సెప్టంబర్ 2024


## వినాయక నవరాత్రులు, మిలాద్ ఉన్ నబి వేడుకలను

## శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : వినాయక నవరాత్రి వేడుకలు, మిలాద్ ఉన్ నబి వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వివిధ మత సంఘాల నాయకులు, పోలీసు రెవెన్యూ విద్యుత్తు నీటిపారుదల శాఖల అధికారులు సంబంధిత శాఖల అధికారులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 7 నుంచి 11 రోజులపాటు జరిగే వినాయక నవరాత్రి వేడుకలు, 17వ తేదీన జరిగే మిలాద్ వున్ నబి వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ మత సంఘాల నాయకుల అభిప్రాయాలను కలెక్టర్, ఎస్పీ రూపేష్ లు తెలుసుకున్నారు.

వివరాలు 2లో

- మట్టి వినాయకుల ప్రతిమలు ప్రతిష్టించాలి.
- ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి.
- నవరాత్రుల లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.
- నిమజ్జనం రోజు నిమజ్జనానికి గుర్తించిన ప్రదేశాలలో క్రేన్లు, బారికేట్లు, నిరంతర విద్యుతో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి.
- సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేయాలి.
- శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,ఎస్పి రూపేష్.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా

## అధికారుల చర్యలు చేపట్టాలి

- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- మంజీరా బ్యారేజ్‌ను సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

వివరాలు 2లో

## ప్రత్యేక అధికారుల "చెత్త" పాలన.!

కంది మేజర్ న్యూస్ : కంది గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయి కాలనీలలో దుర్గంధం వెదజల్లుతుంది. ప్రస్తుతం వర్షాకాల సీజన్ నడుస్తుండడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోతుండడంతో దోమలు, ఈగల బెడద విపరీతంగా ఉందని కాలనీలోని ప్రజలు నెత్తినోరు బాదుకుంటున్నారు. ఈ అపరిశుభ్రత వల్ల కంది గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పరిశు భ్రంగా ఉంచాల్సిన గ్రామ కాలనీలను గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల గ్రామంలో పారిశు ధ్యం పడకేసింది అంటూ గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అపరిశుభ్రత కారణంగా జ్వరాలు వస్తున్న సందర్భం ఉన్నది అధికారులు మేల్కోవాల్సిన ఎంతైనా ఉంది ఇక్కడ కనిపిస్తున్న చిత్రాలు కంది గ్రామ ప్రధాన కూడళ్ల లోనివి



మచ్చుకు కొన్ని మాత్రమే. కంది తాసిల్దారు మీటింగ్ ఏర్పాటు చేసి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు వేయాలని హొటల్ యజమానులకు తెలిపారు. మండలాధికారులు విధులు సరిగా నిర్వర్తించకపోవడమే దీనికి కారణం అన్నట్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిపోయింది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నేషనల్ హైవే పక్కన చెత్త కనబడడం కాలువల్లో కొట్టుకపోవడం గమనార్హం.

## వరద నష్టాన్ని అంచనా

## వేసి ప్రభుత్వానికి నివేదిక

**ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : భారీ వర్షాలకు జిల్లాలో వరద నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోభారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణనష్టం, పంట నష్టం, శాఖల వారీగా జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వలన వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు.

వివరాలు 2లో

## వినాయక నవరాత్రులు, మిలాద్ ఉన్ నబి వేడుకలను

# శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి




**మొదటి పేజీ తరువాయి**

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని రోడ్లపై ఉన్న గుంతలను ఆర్ అండ్ బి శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూడిపించాలన్నారు. వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు నీటిపారుదల శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు వినాయక నిమజ్జనాలు జరిగే ప్రాంతాలలో ఏర్పాటు క్రేన్ల ఏర్పాటు ఇలాంటివి చేపట్టాలన్నారు.వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా షీ టాయిలెట్లు ఏర్పాటు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు తాగునీటి సరఫరా ఇలాంటివి చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులు కలెక్టర్ సూచించారు. నవరాత్రుల సందర్భంగా చేపట్టే బందోబస్తు వివరాలను ఎస్పీ వివరించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్ణీత నమూనాలో వినాయక మండపాల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవాలని వినాయక మండపాల వద్ద అవాంఛనీయ సంఘటన జరగకుండా వినాయక మండపాల నిర్వాహకులు ప్రతిరోజు రాత్రి కాపాలా ఉండాలన్నారు. నైట్ డ్యూటీ పెట్రోలింగ్కు వచ్చే పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ సూచించారు. అవాంఛనీయ సంఘటన జరగకుండా అడుగడుగున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపనున్నట్లు ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాల శోభాయాత్రలు విద్యుత్ వైర్లను విగ్రహాలను తరలించే వాహనాలకు తగలకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. మట్టి విగ్రహాల ఆవశ్యకతను తెలిపేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన గూడ పత్రికను కలెక్టర్ జిల్లా ఎస్పీలు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు వివిధ మత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి**

సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు . జిల్లాలోని ఆందోల్ , న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించినట్లు తెలిపారు.సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు . ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు.దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు కుంటలు వాగులలో భారీగా వరద నీరు వస్తున్నందంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చెరువులో వాగులు వంకల వైపు ప్రజల వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసరమైతే బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు , వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో భారీ వర్షాలపైసమీక్ష నిర్వహించారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## మాజీ మంత్రి హరీష్ రావు



చేగుంట: మేజర్ న్యూస్::ఐ తెలంగాణ రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ఏర్పడిన వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సోమవారం వారు చేగుంట లో డిష్ రాజు నిర్వహిస్తున్న ఫలహారాల బండి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి అడుగు కూడా ముందుకు వేయడం లేదని, ఈ సమయంలో కూడా ఇల్లు, కార్యాలయం వదలకుండా ఉండడమే కాక ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఆయన వివేకానికి నిదర్శనం అన్నారు. మా ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మమ్మల్ని విమర్శించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులను ఆదుకోవడం వదిలేసి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని ఆయన దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టే వరద బాధిత కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కూడా పాలు పంచుకుంటారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ప్రజలను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శించారు. వరదల్లో మృతి చెందిన వారు 31 మంది అయితే ,ప్రభుత్వం తప్పుగా 16 మంది అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సహాయక చర్యల్లో మా కార్యకర్తలు పాల్గొంటున్నారని, ఇప్పటివరకు 31 మంది మృతి చెందినట్లు మా దగ్గర ఆధార సమాచారం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అక్కడి 74 సంవత్సరాల ముఖ్యమంత్రి సహాయక చర్యల కోసం పర్యటిస్తుంటే, 54 సంవత్సరాలు ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉండడం విచారకరమన్నారు. వాతావరణ శాఖ వారు ముందస్తు హెచ్చరిక చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజలు 9 సీట్లు ఇస్తే 9 మందిని కూడా కాపాడలేక పోయారని వాపోయారు. ఖమ్మం జిల్లాలో సహాయం కోసం బాధితులు రోడ్డెక్కితే వారిపై పోలీసులు లాటీచార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలపై లాఠీ చార్జ్ చేయడమా అని ఆయన ప్రశ్నించారు.మృతి చెందిన వరద బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని వరద బాధితుల సహాయం కోసం ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టి, ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ,టిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజిరెడ్డి, రాజగోపాల్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి ,చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : దివంగత నేత శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి (ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,కాంగ్రెస్ నాయకుడు 15వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ బీరంగూడ కమాన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ రఘురాం రెడ్డి రాజశేఖర్ రెడ్డి శివకుమార్ బాలు రామోజీరావు స్థానిక స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తూప్రాన్ బాలుల గురుకుల పాఠశాలలో దారుణం

తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ బాలుల గురుకుల పాఠశాలలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో 9వ తరగతి ముగ్గురు విద్యార్థులను విచక్షణారహితంగా చితకబాదిన పది మంది 10వ తరగతి విద్యార్థులు గుద్దులు నోట్లో కుక్కి బాట్లు రాడ్లతో విచక్షరహితంగా కొట్టిన 10 మంది విద్యార్థులు. ఉదయం స్కూల్ ప్రిన్సిపాల్ తో గొడవకు దిగిన తల్లిదండ్రులు. 10 మంది విద్యార్థులకు టి.సి లు ఇచ్చి ఇంటికి పంపిస్తాము. ఇష్యు బయటకుకు వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులను సముదాయిస్తున్న ప్రిన్సిపాల్. గత రెండు నెలల క్రితమే కాలేజ్ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులపై దాడి చేసి గాయపరిచిన విషయం మరువక ముందే బాలుల గురుకుల పాఠశాలలో రెండోసారి గొడవలు జరగడంతో ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు . ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సరియైన పర్యవేక్షణ లేకపోవడమే వరుస గొడవలకు కారణమని తెలుస్తోంది ...






# వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక

**మొదటి పేజీ తరువాయి** జిల్లాలో ఇప్పటివరకు 165 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని, పంచాయతీరాజ్ 09 రోడ్లు ,ఆర్ అండ్ బి-11 రోడ్లు దెబ్బతిన్నాయని నివేదికలు అందజేశారని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక చెరువు, ఒక కెనాల్ బ్రి చ్ అయినట్లు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు (07) పాక్షికంగా దెబ్బతిన్నాయని విద్యాశాఖ అంచనా వేశారని చెప్పారు. పాపన్నపేట మండలం కొంపెల్లి గ్రామంలో ఒక పశు మృతి చెందిందని జిల్లాలో 223 ఇండ్లు పాక్షికంగ దెబ్బతిన్నట్లు అంచనా వేశామని చెప్పారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని , ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత జడ్పీ సీఈవో, డిపిఓ ను ఆదేశించారు.వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో ఎల్లయ్య జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి శ్రీరామ్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
3 సెప్టెంబర్ 2024

## బి.ఎస్.ఎన్.ఎల్. అండర్ గ్రౌండ్ కేబుల్‌ను తస్కరించిన 14 మంది నిందితులను పట్టుకున్న బోయిన్‌పల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఎస్.ఎన్.ఎల్.కు చెందిన అండర్ గ్రౌండ్ కాపర్ కమ్యూనికేషన్ కెబుల్ వైర్లను తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ఘరానా ముఠాను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 10లక్షల విలువైన కెబుల్ వైర్‌ను,బజాజ్ ప్యాసింజర్ ఆటో,బజాజ్ పల్సర్ బైక్,హిరో హెడ్.డి. బైక్,రెండు జాకెట్లను,రెండు ఐరన్ డిగ్గింగ్ బార్ పిన్ షేప్ రెండు హ్యాయ్‌లను స్వాధీనం చేసుకోవడ ం జరిగిందిన నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈమేరకు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నిందితులు వి.వినోద్,బండారి వీరన్న,వేముల శ్రీను,గుంజా రాములు,వేముల రాజేష్, గోగులా వినోద్,వేముల యేసు,వేముల నాగరాజు,వల్లపు వినయ్,వేముల సైదులు,గుంజా కృష్ణ,బండారి ప్రవీణ్,ఒంటిపూడి రాంబాబుతోపాటు క్రైమ్ ప్రాపర్టీ రిసీవర్స్ కేతావత్ రమేష్,గొల్లియాల సత్యనారాయణలతో,పాటు ఏ-1 బండారి రమేష్‌లుకల్సి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ఏ-1 బండారి రమేష్ ,ఏ-15 మక్కాల వినోద్,ఏ-16 రైలోల్లు మహేష్‌లు పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. ఈ ముఠాకల్సి రాత్రిపూట బి.ఎస్.ఎన్.ఎల్.కు చెందిన కాపర్ కెబుల్ వైర్ల నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతానికి అసలైన బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులుగా నటించి, ప్రత్యేకంగా జాకెట్‌ను ధరించి, రాత్రిపూట ఈ కెబుల్ వైర్‌ను ఆటోలో తస్కరించుకుని,తమకు తెలిసన ఇద్దరు స్క్రాప్ వ్యాపారులకు అమ్ముతుంటారు. బి.ఎన్.ఎస్.ఎల్. ఉద్యోగులు రోడ్డుమీ మాయం అయిన విషయాన్ని బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి సి.సి.ఫుటేజీ కెమెరాలద్వారా నిందితుల ఆచూకి చేసుకుని,ఈ గ్యాంగ్ తాడ్‌బన్ చౌరస్తావద్ద ఆటో,టూ వీలర్‌మీద కెబుల్ వైర్లను తరలిస్తుండగా, తమ పోలీసులు మాటువేసి 14 మంది నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కెబుల్ వైర్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు,పరారీలోనున్న వారికోసం గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ అదనపు డి.సి.పి. పి. ఆశోక్‌కుమార్,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాలకృష్ణారెడ్డి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మినారాయణరెడ్డి,అదనపు ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్,ఎస్.ఐ. డి. తుల్జారామ్,క్రైమ్ స్టాఫ్ అనిల్‌కుమార్,రమేష్ మురారి, శివకుమార్,ఎం. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేందుకు నిరంతరం సిద్ధంగా ఉండాలి -అధికారులకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: విపత్కర సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తామని, అధికార యంత్రాంగంతో పాటు తమ పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు పద్మారావు గౌడ్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారులతో కలిసి సీతాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్‌లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆశాలత, ఎంఆర్‌ఓ భూపతి గౌడ్, డీఈ వెంకటేశ్వర్లు, స్వర్ణలత, శ్రీనివాస్, ఎస్.ఐ. గంగాధర్, విద్యాధికారి డాక్టర్ సక్కుబాయి తో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, బీఆర్‌ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, నాయకులు రాజసుందర్, కంది నారాయణ, లింగాని శ్రీనివాస్, కంది నారాయణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో తాము చేపట్టిన చర్యలు ఫలించి సికింద్రాబాద్ పరిధిలో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తలేదని వివరించారు. గతంలో చిన్నపాటి వర్షాలకు కూడా లాలాపేట, భవానీ నగర్ తదితర ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు చోటుచేసుకొనేవని తెలిపారు. గత



పదేళ్ళ కాలంలో లాలాపేట్ వద్ద రూ.4 కోట్లతో కొత్త కల్వర్టు, ఫ్రైడే మార్కెట్, మహమ్మద్ గూడా, ఎల్ నారాయణ నగర్ ప్రాంతాల్లో రూ.2.5 కోట్ల ఖర్చుతో కల్వర్టులు నిర్మించామని తెలిపారు. సీతాఫలమండి లోని తమ కార్యాలయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది, విపత్కర సందర్భాల్లో ప్రజలు ఆదుకొనేలా ఏర్పాట్లు జరిపామని తెలిపారు. వర్షాలు కురుస్తున్న దశలో తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, అధికారులు తమకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. తిరగాల్సిన అగత్యం నివారించాలని సూచించారు.

# గొప్ప మహోన్నత వ్యక్తి వైఎస్సార్

★ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్

★వైఎస్సార్ వర్థంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు

★వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు సేవచేయాలని నిత్యం తపించిన గొప్ప మహోన్నత వ్యక్తి అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. వైఎస్సార్ వర్థంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయం ఎదుట ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘణంగా నివాళుర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ రె డ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు కుతాడి సాయి, ఎస్సీ సెల్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునిత, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, యూత్ అధ్యక్షులు మాట్ల వినయ్, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు : గొట్టిముక్కల పాండురంగరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రభావం ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగరావు కోరారు. అత్యవసరం అయితే తప్ప బయటకి రావద్దు అని అన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున అప్రమత్తంగా ఉండాలని కోరారు. బయట పని పై వెళ్ళినప్పుడు విద్యుత్తు స్థంబాలకి దూరంగా ఉండి రోడ్ల పై గుంతలు మాన్ హోల్స్ ని గమనించగలరు అని తెలిపారు.

### తెలంగాణ సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేద్దాం

- తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం - సగరులలో రాజకీయ చైతన్యం దిశగా అడుగులు



కొంపల్లి మేజర్ న్యూస్ : సగరులలో రాజకీయ చైతన్యం దిశగా రాష్ట్ర సంఘం చేస్తున్న ఈ కృషిని అభినందిస్తూ, ఈ సదస్సును సగర సంఘం యువ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సగర యువజన సంఘం నాయకులు సూచించారు. సోమవారం ప్రెస్ క్లబ్ హాల్లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన హైదారాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర పిలుపు నిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగరలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి యువత రాజకీయాల్లోకి రావడానికి ఉత్సాహం చూపిస్తుందన్నారు. ఈ రాజకీయ చైతన్య సదస్సు ద్వారా రాజకీయ నాయకులు అవ్వాలనే తపన ఉన్నవారు మరింత అవగాహన పొంది వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా కృషి చేయాలని తెలిపారు. రాజకీయాల్లో వివిధ పార్టీల్లో ఉండే బీసీలకు ముఖ్యంగా సగర కులానికి సంబంధించిన నాయకులకు అన్యాయం జరుగుతుందని, కేవలం సగరులను ఓటు బ్యాంక్ గానే చూస్తుంది తప్పా నాయకులను చేయాలనే ఏ పార్టీ అనుకోవట్లేదని తెలిపారు. ఈ రాజకీయ చైతన్య సదస్సుకు తెలంగాణ సగర యువజన సంఘం నాయకులందరూ, వారు ప్రతినిత్యం వహిస్తున్న జిల్లాలు, ప్రాంతాలనుండి వివిధ రాజకీయ పార్టీలలో వార్డ్ నెంబర్ స్థాయినుంచి ఆపై వివిధ స్థాయిలో ప్రజాప్రతినిధిగా సేవ చేయాలనుకునే వారి వివరాలు సేకరించి ఈ సదస్సుకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కమిటీ అధ్యక్షులు మార్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగర పాల్గొన్నారు.

## రహీంపురాలోని గౌండ్ల మఠంలో ధర్మకర్తల పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః శ్రావణ మాసం చివరి రోజును పురస్కరించుకుని సోమవారం రహీంపురాలోని గౌండ్ల మఠంలో ప్రతి ఏటా మాదిరిగానే,ఈసారికూడ ఆలయ ధర్మ కర్తల పాలక మండలి ప్రతినిధులు కొత్త నవీన్‌కుమార్ గౌడ్,నిర్మల నీలకంఠం గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్‌గౌడ్,సలహాదారులు నిర్మల నీలకంఠం గౌడ్‌లుకల్సి సూరబండేశ్వర,కాత్యాయనీ దేవిలకు వారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, కౌండిన్య హాల్‌లో భక్తులందరికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని, ప్రతి ఏటా శ్రావణ మాసం ఉపవాసాలను భక్తులు ఎంతో భక్తి,శ్రద్ధలతో నిర్వహించి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బుర్ర భాస్కర్‌గౌడ్,కార్య నిర్వాహకు కార్యదర్శి యఘ్నేశ్వర్‌గౌడ్,కోశాధికారి నిర్మల మనుజేందర్‌గౌడ్,కార్య నిర్వాహక కార్యదర్శి పంజాల ఆశోక్‌కుమార్ గౌడ్,గోదా వెంకటేష్ గౌడ్,దేశం శంకర్ హరిప్రసాద్ గౌడ్,సాయినాథ్ గౌడ్, కొత్త ప్రవీణ్‌కుమార్ గౌడ్,మల్లం శివకుమార్ గౌడ్,గడ్డమీది నాగేందర్‌గౌడ్,నిర్మల ప్రవీణ్‌కుమార్ గౌడ్,బి. ఆశోక్ గౌడ్,కె. శ్రీనివాస్ గౌడ్,ఎం. మధుసూదన్ గౌడ్,ఏ. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# అన్నదానం మహాదానం

▶▶ బల్లి శ్రీనివాస్, బాల మహేష్, నంగునూరి ఆశోక్‌కుమార్

▶▶ శ్రీబాలాజీ అసోసియోషన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అన్నదానం మహదానమని శ్రీబాలాజీ అసోసియోషన్ కమిటి సభ్యులు పేర్కొన్నారు. శ్రావణమాసం సోమవారం సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని నాచారం ఫైర్ విక్టిం కాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీబాలాజీ అసోసియోషన్ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజుల చేశారు. ఈసందర్భంగా కమిటి ప్రతినిధులు బల్లి శ్రీనివాస్, బాల మహేష్, నంగునూరి ఆశోక్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ...పేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆకలితో ఉన్న వారికి అన్నంతో కడుపు నింపినప్పుడు కలిగే ఆనందం ఆంతా ఇంతా కాదని వారు తెలిపారు. శ్రావణ మాసంలో, ప్రతి అమవాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు మూల సోమయ్య, సిద్దులుయాదవ్, శాగంటి వెంకటేష్, వెంకటనర్శయ్య, బల్లి శ్రీధర్, పెద్ది మురళి, గణేష్, కట్కం శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గోన్నారు.

# 4న తెలంగాణ జనసమితి భారీ ర్యాలీ



ః ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో తెలంగాణ జనసమితి విలేకరుల సమావేశం జరిగింది. ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుఎం. నరసయ్య, బి.రాంచందర్, యశ్వంత్‌కుమార్,జైపాల్‌రెడ్డి,సురేశ్‌కుమార్,లక్ష్మణ్ ,మెరుగు శ్రీనివాస్ యాదవ్,అజయ్‌గౌడ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈనెల 4న ఎమ్మెల్సీ కోదండరాంకు ఆత్మీయ సత్కారం త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా భారీ ర్యాలీకి కూడా సన్నాహాలు చేస్తున్నట్లు ఎం.నరసయ్య తెలిపారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ రాంపూర్ గ్రామాలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలోటి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి, టి పి సి సి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, , యువ నాయకులు సుదీర్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలు కష్టాలను తీర్చి. సంక్షేమమే రెండు కళ్ళుగా పాలించి ప్రజల కోసమే బతికి ఎంతోమంది నాయకులు వచ్చి వెళ్లిన వైయస్ రాజశేఖర్ రెడ్డి లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవించే ఉంటారు గుండెల్లో గుర్తు ఉండే మహా నాయకుడుఅని, వైస్సార్ ఆశయాలతో ముందుకు వెళ్దాం,ఆరోగ్య శ్రీ, రుణమాఫీ వంటి పథకాలు తెచ్చిన ఘనత వైయస్సార్ కి దక్కిందని

2009లో మరోమారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరుతూ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం తో ఆ మరణ వార్తతో చాలా మంది అభిమానుల



గుండెలు ఆగిపోయాయి రాష్ట్ర ప్రజలకు హృదయ ఘోష మిగిలించిన వ్యక్తి అని గుర్తు చేయడం జరిగింది కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్ మండల ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మహేందర్ రెడ్డి, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి,మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్ గౌడ్, గడ్డమీది నర్సింలు శ్రీనివాస్ రెడ్డి, పట్లూరు అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్షాలకు విరిగిపడిన చెట్టు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బొల్లారం గండిగూడెం మధ్య చెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాలకు చెట్లు నేల కులాయని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి సహాయక చర్యలను చేపట్టాలని కోరారు.భారీ వర్షాలకు డ్రైనేజీలు రోడ్లపై నీరు చేరుతోందని స్థానికులు చెబుతున్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థులమిత్ర బృందం (1983-1984) ఎస్ ఎస్ సి వారు నిర్వహించిన మహాశివుని ప్రత్యేక పూజలో కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. పులి మామిడి రాజు మాట్లాడుతూ ఈ ఆలయం చాలా పురాతనమైనదని, ఈ ఆలయాన్ని మిత్రులందరూ కలిసి దినదినాభివృద్ధి చేస్తున్నందుకు గాను వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తదుపరి భక్తులందరికి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి పృథ్వీరాజ్,



కనిగిరి శంకర్, గంట శివయ్య, జి. రాజు, పి. వీరేశం, తోట చంద్రశేఖర్, సి. అరవింద్, శ్రీనివాస్ రెడ్డి, సంగమేశ్వర్, శ్రీశైలం, శంకరప్ప, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రామన్న, అఖిల్, మునిపల్లి రమేష్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించిన కాట దంపతులు



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ టి. భాస్కర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నిండుకుండల మారుతున్న చెరువులు

**అలుగు పారిన జిన్నారం వావిలాల చెరువులు**
**చెరువులను పరిశీలించిన తాసిల్దార్ బిక్షపతి**

జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నీటి కలను సంతరించుకున్నాయి.మండల కేంద్రంలోని వావిలాల,ఉట్ల, నల్తూరు చెరువులు భారీ వర్షాలకు మత్తడి దూకింది.అదేవిధంగా వావిలాల చెరువు భారీ వర్షాలకు నిండుకుండలా మారి మత్తడి దూకింది. మత్తడి దూకిన విషయం తెలుసుకున్న తాసిల్దార్ బిక్షపతి చెరువులను సోమవారం పరిశీలించారు. అదేవిధంగా ఊట్ల గ్రామంలో భారీగా నిండుకున్న చెరువులను తాసిల్దార్ పరిశీలించారు. కాగా భారీ వర్షాల



నేపథ్యంలో మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగోడు తహసిల్దార్ బాల లక్ష్మి సోమవారం అన్నారు. తహసిల్దార్ ఆర్ఐ ఫెరోజ్ తో కలసి కొండాపురం జగిర్యాల చెరువును పరిశీలించారు. మండలంలోని డి ఎన్ టి తండాకు చెందిన పకీర ఇల్లు వర్షానికి కూలడంతో ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించినట్లు తాహసిల్దార్ పేర్కొన్నారు.



# లక్ష్మీ నగర్‌లో శిథిలావస్థకు చేరిన ఇండ్లు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక లక్ష్మీ నగర్ లో పలు ఇండ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన స్థానికుల్లో నెలకొంది.38 సంవత్సరాల పురాతన ఇల్లు పెచ్చులూడిపోయి శిథిలావస్థకు చేరింది.ఈ ఇంట్లో ఎనిమిది కుటుంబాలు ఉన్నాయి. అదేవిధంగా మరో ఇల్లు శిథిలావస్థకు చేరడంతో ఖాళీగా దర్శనమిస్తోంది. ఇంట్లో అసాంఘిక కార్యక్రమాలు



జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్ల చుట్టుపక్కల వ్యక్తులు ఇవి ఎప్పుడు కూలిపోతాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా లక్ష్మీ నగర్లో శిథిలావస్థకు చేరిన ఇండ్లు చాలానే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

# కుండపోత వర్షం... జనజీవనం అతలాకుతలం

- నీట మునిగిన కాజు వే వంతెనలు,పంటలు
- ధ్వంసమైన తారు రోడ్లు, కూలిన ఇండ్లు
- పొంగిపొర్లిన చెక్ డ్యాములు,నిండిన చెరువులు
- తూప్రాన్ డివిజన్ లో **66** పాక్షికంగా కూలిన ఇండ్లు
- తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి





తూప్రాన్ :మేజర్ న్యూస్ : రెండు మూడు రోజుల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది . ఇండ్లల్లో నుంచి జనం బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. తూప్రాన్ డివిజన్ లో 66 ఇండ్లు పాక్షికంగా కూలిన ఇండ్లు తూప్రాన్ మండలంలోని కిష్టా పూర్, యావపూర్,అబోతుపల్లి దగ్గరున్న హల్దీవాగు చెక్ డ్యాంలు పొంగిప్రవహించడంతో కాజ్ వే బ్రిడ్జిలు నీట మునిగి పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఆ రోడ్లపై ఎవరూ వరద నీళ్లను దాటి పోకుండా అధికారులు రోడ్లకు అడ్డంగా స్టాపర్లు, ముండ్ల కంచెలను ఏర్పాటు చేశారు.తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చేగుంటమండలంలో 31, తూప్రాన్ మండలంలో 15,వెల్దుర్తి మండలంలో 11, మనోహర బాద్ మండలంలో 2,మాసాయిపేట మండలంలో 5, నార్సింగి మండలంలో ఒకటి చొప్పున ఇండ్లు డ్యామేజ్ అయినట్లు ఆర్డీవో జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా బియ్యం, 3200 రూపాయల చొప్పున నగదును అందజేశారు. అలాగే పూర్తిగా ఇండ్లు కూలి నిరాశ్రయులైన వారిని దగ్గర్లోని పాఠశాలలకు. పంచాయతీ భవనాలకు, వారి బంధువుల ఇంట్లో ఆశ్రయం కల్పించారు. తూప్రాన్ మండలంలోని ఘనపూర్ లో 8 మందిని, ఇమాంపూర్ లో 4, నాగుల పల్లిలో ముగ్గురికి వారి సమీప బంధువుల ఇండ్లల్లో ఆశ్రయం కల్పించారు. వరదనీళ్లతో చెక్ డ్యాంలు పొంగి పొర్లుతున్నాయి.దీనివల్ల వాగు బ్రిడ్జిలు మునిగిపోవడంతో కిష్టాపూర్,యావపూర్, గుండ్రెడ్డీపల్లి రోడ్లను మూసేశారు. వర్షాలకు గుండ్రెడ్డిపల్లి, మల్కాపూర్, కోనాయపల్లి రోడ్లు ధ్వంసం అయ్యాయి. మరి కొన్ని రోడ్లు కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి.పలు చెరువులు, కుంటలు నిండుకున్నట్లు సమాచారం.తూప్రాన్ పెద్దచెరువు కట్టుకాలువ వరద నీళ్లతో పారుతోంది. దీనితో కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పొదలను, చెత్తా చెదారాన్ని హిటాచి యంత్రాలతో తొలగించారు. పెద్దచెరువులో క్రమంగా నీటి మట్టం పెరుగుతోంది. పోలీసులు, రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.మరో వైపు ఆర్డీవో జయచంద్ర రెడ్డి పలు చోట్ల స్వయంగా పర్యటించి ఎప్పటికప్పుడు డివిజన్ వర్షం పరిస్థితులను పర్యవేక్షించారు.పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.కొన్ని చోట్ల పంటపొలాలు నీటమునిగాయి.రోడ్లపై నుంచి వరద నీళ్లు ప్రవహించాయి. తూప్రాన్ మండలంలో సోమవారం వరకు 53మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం సాయంత్రం ముసురు వాన చినుకులు కురిశాయి. మొత్తం మీద తూఫాను ప్రభావం వల్ల వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో,చెరువులు,కుంటల్లో ఆశాజనకంగా నీళ్లు రావడంతో రైతులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## తూప్రాన్ లో రెండు రోజుల నుంచి వరద ఉధృత్తి తో రాకపోకలు నిలిపివేత

### సహాయక చర్యల్లో భాగంగా ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, హల్దీ వాగు పొంగిపోరడంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం కిష్టాపూర్ సమీపంలో హల్దీ వాగు పొంగి పోతుండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు తూప్రాన్ నుంచి కిష్టాపూర్ వైపు రాకపోకలు అధికారులు నిలిపివేశారు అలాగే కిష్టాపూర్ యావపూర్ రాకపోకలు నిలిపివేశారు అలాగే గుండ్రెడ్డిపల్లి వైపు నుంచి తూప్రాన్ కు రాకపోకలు నిలిపివేయడంతో గ్రామస్తులు దూర ప్రాంతాల నుండి తూప్రాన్ కు రావడం జరుగుతుంది, భారీ వర్షాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదివారం సోమవారం ఉదయం నుంచి పర్యటించారు తూప్రా మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేని వర్షాలతో వాగులు, వంకలు పొంగుతున్న క్రమంలో రాకపోకలు ఇబ్బందుల వల్ల ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ రాకపోతే వేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు,

## భద్రత బందోబస్తు కోసం ఆన్లైన్ అనుమతి తప్పనిసరి

**- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : గణేష్ మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించేందుకు కోసం గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్ నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం సూచించారు గణేష్ మండపాలను నిర్వహిస్తున్న వారు వారి మండపాలు ఏఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు ఆన్లైన్ ద్వారా పోలీస్ నిఘా విభాగానికి తెలియజేస్తే ఆ మండపాల వద్ద ఎలాంటి ఆవాజినీయ ఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహించి భద్రత కల్పిస్తామన్నారు సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు నమ్మి ప్రజలు నిర్వాహకులు తొందరపాటు చర్యలు చేపట్టరాదు అన్నారు ఖచ్చితమైన సమాచారంతోనే పోలీసులకు తెలియజేస్తే చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు మండపాల వద్ద ఇతర ప్రాంతాల వద్ద ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే డయల్ 100 కు గాని మెదక్ జిల్లా నిఘా విభాగం8712657888 నంబర్కు ఫోన్ చేసి తెలియ చేయవచ్చుని ఆయన తెలిపారు.

## తూప్రాన్ పెద్ద చెరువును పరిశీలిస్తున్న

**మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని తూప్రాన్ పెద్ద చెరువులోకి హల్ది వాగు నుండి గత రెండు రోజుల నుండి భీభత్సంగా వరదరావడం వల్ల సోమవారం పెద్ద చెరువు కట్టు కాలువను హిటాచి దారా శుభ్రపరచి చెరువులో ఉన్న పిచ్చి మొక్కలను పరిశీలించి అనంతరం వాటిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ఆదేశించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ తూప్రాన్ పెద్ద చెరువులోకి భారీ ఎత్తున కట్టు కాల్వ ద్వారా నీరు రావడం వల్ల కాలువ శుభం లేకపోవడం వల్ల ఎక్కడి చెత్త అక్కడే ఉండడంవల్ల హిటాచి తెప్పించి తొలగించారు, పెద్ద చెరువులోకి నీళ్లు చెరువు నుండి అలుగు పారితే తూప్రాన్ పట్టణ ప్రజలు రైతులకు రెండు పంటలు పండే అవకాశం ఉన్నందున ఎంతో ప్రతిష్టంగా నీటిని వృధా కాకుండా పెద్ద చెరువు నింపుతే పశువులకు రైతులకు రెండు పంటలు పండే చెరువు కాబట్టి ఎంతో ఉత్సాహంతోని నింపాలని ఉద్దేశం కాలువను శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రవీందర్ గుప్తా, మున్సిపాలిటీ సిబ్బంది ఇరిగేషన్ సిబ్బంది ఇప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సహాయ చర్యలు చేపడుతున్నారు,



## యువతి యువకులకు వృత్తి నైపుణ్య శిక్షణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ వారిచే ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల నందు శిక్షణ ఇవ్వ డానికి 10వ బ్యాచ్ తరగతులు ప్రారంభం అవుతాయి. కావున ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం, మెదక్ నందు తేదీ:-09-09-2024 లోపు దరఖాస్తులను సమర్పించవలెనని తెలిపారు. ప్రతి కోర్సులో ఒక బ్యాచ్ కి 30 మంది అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని, శిక్షణ పూర్తి కాలం 03 నెలలు ఉంటుంది. పూర్తయ్యా క పరీక్ష నిర్వహించి ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ అందించడం జరుగుతుంది.1)ఫ్యాషన్ డిజైనింగ్ 7వ తరగతి పాస్ 3నెలలు ఫీజు 1500 ,2)బ్యూటీషియన్ కోర్సు (బ్యూ టీ పార్లర్)7వ తరగతి పాస్3నెలలు ఫీజు 1500 ,3)కంప్యూ టర్ కోర్సు (ఎమ్మెస్ ఆఫీస్)10వ తగరతి పాస్ / ఫెయిల్ 3నెలలు ఫీజు 1000 ,4)సి.సి. టి.వి. రిపేర్ మరియు అమరిక కోర్స్10వ తగరతి పాస్/ ఫెయిల్ 3నెలలు ఫీజు 1500 5),కంప్యూ టర్ హార్డ్ వేర్10వ తగరతి పాస్/ ఫెయిల్ 3 నెలలు ఫీజు 1500 ,6)ఎలక్ట్రికల్ (హౌస్ వైరింగ్)10వ తగరతి పాస్/ ఫెయిల్ 3నెలలు 1500.,7)మొబైల్ సర్వీ సింగ్ మరియు రిపేర్ 10వ తగరతి పాస్/ ఫెయిల్ 3 నెలలు ఫీజు 1500, కావున ఈ అవకాశాన్ని జిల్లలో గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు పి. మనీషా సెంటర్ ఇంఛార్జ్ సెల్ నెం: 7396313741 సంప్రదించగలరు.

## వీరభద్రేశ్వరుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామికి శ్రావణ మాసం ముగింపు,శ్రావణ మాసం చివరి అమావాస్య ను పురస్కరించుకుని అర్చకులు అభిషేకం,ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి హారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేయడం జరిగింది,తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు,భక్తులతో ఆలయం కిటకిటలాడింది,ఈ సందర్భంగా కంబాలపల్లి వాస్తవ్యులు ఈశ్వర్ పటేల్,కుటుంబ సభ్యులు ఆలయ సన్నిధిలో అన్నదానం చేశారు

# హైదరాబాద్‌లో మొట్టమొదటి ఎరయా ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎరయా ఫర్టిలిటీ హైదరాబాద్‌లో తన కొత్త అత్యాధునిక ఐ పి ఎఫ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సౌకర్యాన్ని మల్కాజ్ గిరి నియోజకవర్గ – లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ మరియు ఎరయా ఫర్టిలిటీ డైరెక్టర్ డాక్టర్ ఐశ్వర్య నుపూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. కాళీ ప్రసాద్ రావు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తెలంగాణ అధ్యక్షుడు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ కొత్త కేంద్రం అత్యున్నత ప్రమాణాలు, ప్రోటోకాల్స్, మరియు విధానాలతో పాటు అధునాతన వైద్య మౌలిక సదుపాయాలను కలిగి ఉంది, ఇందులో ఓ టి, ఐ యు ఐ మరియు ఐ వి ఎఫ్ ల్యాబ్‌లు మరియు రోగులకు వ్యక్తిగత సంరక్షణ అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ ఫర్టిలిటీ నిపుణులతో, ఎరయా ఫర్టిలిటీ మహిళలు మరియు పురుషుల కోసం సమగ్ర ఫర్టిలిటీ పరీక్షలను, ఐ యు ఐ మరియు ఐ వి ఎఫ్ వంటి అధునాతన గర్భాధాన విధానాలను, పూర్వ సంయుక్త జన్యుపరీక్ష మరియు ఎగ్, ఎంబ్రియో, మరియు స్పెర్మ్ ఫ్రీజింగ్ వంటి భద్రతా ఎంపికలను, అలాగే పి ఆర్ పి మరియు స్టెమ్ సెల్ థెరపీని అందిస్తోంది.

మా సమగ్ర దృక్పథం ఆధునిక వైద్య సాంకేతికతను ప్రతి రోగి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత సంరక్షణ ప్రణాళికలతో సమన్వయం చేస్తుంది. మేము ఆహార మార్గదర్శకాలు, మందులు, వ్యాయామ సూచనలతో పాటు వ్యక్తిగత ఫర్టిలిటీ చికిత్సా ప్రణాళికలు వంటి విస్తృత సేవలను అందిస్తున్నాము. ప్రారంభ సంప్రదింపుల నుండి ఫర్టిలిటీ సంరక్షణ వరకు మరియు ఆ తర్వాత కూడా, ఎరయా ఫర్టిలిటీ మా రోగుల వివిధ అవసరాలను తీర్చడానికి డిజైన్ చేయబడిన పూర్తి స్థాయి సేవలను అందిస్తుంది. కొత్త ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభంపై మాట్లాడిన ఎరయా ఫర్టిలిటీ డైరెక్టర్ డాక్టర్ ఐశ్వర్య నుపూర్, 'హైదరాబాద్‌లో మా మొదటి ఫర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల మేము అత్యంత సంతోషంగా మరియు గర్వంగా ఉన్నాము. ఎరయా ఫర్టిలిటీ మా రోగులకు అత్యుత్తమ నాణ్యతైన సంరక్షణ మరియు చికిత్సను అందించడానికి కట్టుబడి ఉంది. ప్రపంచ స్థాయి ఫర్టిలిటీ సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జంటలు పేరెంట్హుడ్‌ను స్వీకరించడంలో సహాయపడే లక్ష్యాన్ని మేము కలిగివున్నాము. మా కొత్త సౌకర్యం అత్యాధునిక సాంకేతికతతో సజ్జమై ఉంది మరియు నిరంతరం కృషి చేసే నిపుణుల బృందం, ఫర్టిలిటీ సర్టిఫైడ్ నర్సులు, ఎంబ్రియాలజిస్టులు మరియు మానసిక మరియు జన్యుపరిశీలన కౌన్సిలర్‌లతో పనిచేస్తుంది. మేము మా రోగులకు వారి పేరెంట్హుడ్ యాత్రలో దయతో, వ్యక్తిగత సంరక్షణతో మరియు అత్యున్నత నూతనతా ప్రమాణాలతో మద్దతు ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నాము' అని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు జరిగితే సహించేది లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేసీఆర్ ప్రభుత్వ హయాం లో తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దవఖానలు ఏర్పాటు చేయడం ద్వారా పేద ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకొనే వారిని అలాంటి బస్తి దవఖా నాలను పట్టించుకునే నాధుడు లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి బాలానగర్ బాలాజీ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీ దవఖానాలలో స్థానిక కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బస్తి దవఖానాలో ఉన్న రోగులతో కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతి నెలకి 80 నుండి 90 గర్భిణీ స్త్రీలకు డెలివరీలు జరిగేవని అన్నారు. అలాంటిది గత ఎనిమిది నెలలుగా ప్రతి బస్తీ దవఖానలో 20 నుండి 30 మందికి మాత్రమే డెలివరీలు జరగడం బాధాకరమన్నారు. సరైన సమయంలో వైద్యులు ఆసుపత్రికి రాక హాస్పిటల్లో సరైన సిబ్బంది లేక ఒకవైపు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బందికి విష జ్వరాలు వచ్చే సమయంలో సెలవులు పెట్టుకోవద్దని కోరారు. ప్రభుత్వ దవఖానాలో కావలసిన సదుపాయాలకు తన వంతుగా సహాయం చేస్తానని కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## ఐఏఎస్, ఐపిఎస్ పరీక్షలు నిర్వహించే యుపిపిఎస్‌సి దొడ్డిదారిన జాతీయ నియామకాలు



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : జాతీయ ఐఏఎస్, ఐపిఎస్, ఇతర పరీక్షలు నిర్వహించే యు. పి.పి. ఎస్సీ. కార్యా వర్గం, బోర్డు లో దొడ్డిదారిన జాతీయ నియామకాలు జరు న్నాయని, దీనిపై సుప్రీం కోర్ట్ ఎలా వ్యవహా రిస్తుందో మెజారిటి ప్రజ లు వేచి సృస్తున్నారని పబ్బతి అన్నారు. రాజ్యాంగ విరుద్ధం గా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నీచాలకు పాల్పఫడుతుంటే తాజ్యాంగాన్ని రక్షించాలిసిన దేశ అత్యున్నత న్యాయస్థానం మిన్నకుండడం శోష నియమని పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఆయన లీబర్టిలోని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పబ్బతి మాట్లాడుతూ ...రాజ్యాంగంలో స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంలోనే అత్యున్నతమైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలైన ఐ.ఎ.ఎస్,ఐ.పి.ఎస్ ల నియామకాలను నేటి కేందం లోని నాయకత్యం తమకు అనుకూలమైన శక్తులను, వ్యక్తులను దొడ్డిదారిన దేశ అత్యున్నత విభాగల్లోని ఉద్యోగాల్లో నియమించడం అత్యంత ధారుణమనన్నారు. అడ్డదారిలో సర్వీసుల్లోకి వొచ్చిన వారిని వెంటనే తొలగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని పబ్బతి శ్రీకృష్ణ డీమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఉద్యోగాలను ఎలాంటి పరీక్షలు లేకుండా ఒక మోసపూరితమైన దీర్ఘ కాలిక కుట్రలో, వక్రమార్గంలో ఉద్యోగాలను సృష్టిస్తూ, అనుకూలమైన వ్యక్తులను. నియమించడం ద్వారాదీనిపై ఆశాస్రియమైన విధానాలను ప్రతిపక్ష పార్టీల నేతలూ, అన్నింట్లో తల దూర్చే సుప్రీంకోర్టు కూడా మాట్లాడకపోవడం శోచనీయమని. వెంటనే దొడ్డిదారిన నియమించబడ్డ ఉద్యోగాల్లోని వ్యక్తులను తక్షణమే తొలగించాలని మాల మహనాడు డిమాండ్ చేస్తున్నదని. పబ్బతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చాపకింద నీరులాగా రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలన్న ఆలోచన లో భాగమే ఈ నియామకాలని, ఎస్సీల వర్గీకరణ అశాస్త్రీయమైనదని రాజ్యాంగానికి విరుద్ధమైనదని, శ్రీకృష్ణ గుర్తు చేశారు. తక్షణమే అణగారిన కులాలు మేల్కొనాలని ఆయన దళిత, ఆదివాసి. గిరినులకు పిలుపునిచ్చారు. బిజెపి.కి మాతృ సంస్థ ఆర్ ఎస్ ఎస్ కులగణను వ్యతిరేకచడమంటే దేశ ప్రజలను అవమానించడమే అందుకే అందులోని బహుజన ప్రజలు బయటకు రావాలని, తద్వార రాజ్యాంగాన్ని ప్రజలను ప్రజాస్వామిక వాదులను మానవహక్కుల ను కాపాడుకోవచ్చని మాల మహనాడు విజ్ఞప్తి చేస్తున్నదని కృష్ణ గుర్తు చేశారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

# దివంగత వైయస్సార్ వర్ధంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. వైయస్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ స్థానిక నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎంగా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలతో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చారన్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ముఖ్యమంత్రిగా వైఎస్ చూపిన బాట అందరికీ అనుసరణీయమన్నారు. అంతకుముందు బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్ చిత్రపటానికి కెపిహెచ్బి కాలనీలోని రోడ్ నెంబర్ వన్ లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరజ్ తివారి, నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, ప్రవీణ్ కుమార్ ,అరవింద్ రెడ్డి, మదుగౌడ్ ,శివ చౌదరి ,బచ్చు మల్లి , చున్ను పాషా, అయాజ్ ,రమణ, అనిల్ ,షకీల్, రమాదేవి, జ్యోతి, రజిత, సంధ్య, జోజమ్మ, భరతమా రేష్మ , తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పాపి రెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 11 %దీ% బ్లాక్ వద్ద పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి స్థానికల ఆనంద్ తెట్టబవి ఇతర నాయకులతో కలిసి సోమవారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డీ దేవేందర్ రెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,మాయ బాలబర్సయ్య, వంగూరి శరత్ రెడ్డి, జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, కుమార్, ఇర్మయ్య, సులోచన, డేవెడ్, రాజు, సురేష్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ ఆయిల్ చైర్మన్‌గా సతీష్ కుమార్‌కు అదనపు బాధ్యతలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా వీ సతీష్ కుమార్ ఈరోజు అదనపు బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 2021 నుంచి డైరెక్టర్‌గా మార్కెటింగ్ విభాగంలో తన పాత్రలో కొనసాగుతున్నారు. ఇప్పుడు ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. అక్టోబరు 2022 నుంచి ఒక సంవత్సరం పాటు డైరెక్టర్ (ఫైనాన్స్) అదనపు బాధ్యతలు నిర్వహించారు. 35 ఏళ్ల కెరీర్‌లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. కీలక పదవులు నిర్వహించారు. ఇండియన్ ఆయిల్, పెట్రోనాస్ (మలేషియా) జాయింట్ వెంచర్ ఇండియన్ ఆయిల్ పెట్రోనాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, ఇండియన్ ఆయిల్ మారిషస్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పని చేశారు. డైరెక్టర్ (మార్కెటింగ్) హోదాలో ఆయన ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అంతరాయాలు సంభవించినప్పుడు వివిధ భౌగోళిక ప్రాంతాలలో పెట్రోలియం ఉత్పత్తులను నిరంతరాయంగా సరఫరా చేశారు. 'నేషన్ ఫస్ట్', 'ఆన్ డ్యూటీ ఆల్వేస్' స్ఫూర్తికి ఉదాహరణ. ఆయన నాయకత్వంలో మార్కెటింగ్ విభాగం గత మూడేళ్లలో అత్యధిక పనితీరును నిర్ధారిస్తుంది. ఇండియన్ ఆయిల్ బ్రాండ్ ఈక్విటీని మెరుగుపరచడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. దీని కారణంగా ఇండియన్ ఆయిల్ బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ 2023లో 9వ ర్యాంక్‌ను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయిల్, గ్యాస్ కంపెనీల్లోని టాప్ బ్రాండ్‌లలో 3వ ర్యాంక్‌కు చేరుకుంది. డైరెక్టర్ (మార్కెటింగ్)గా ఆయన నియామకానికి ముందు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాష్ట్ర అధిపతిగా ఉన్నారు. రాష్ట్ర అధిపతిగా, ఎల్పీజీ వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీఎల్), ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) వంటి కీలక వ్యాపార కార్యక్రమాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. సతీష్ కుమార్ మెకానికల్ ఇంజనీరింగ్ చేశారు. స్లోవేనియాలోని లుబ్జానా విశ్వవిద్యాలయం నుంచి మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ చేశారు.



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ద్వారకామయి సేవా సమితి అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు ,దాక్షాయిని, శిరీష ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ అమరపాలి కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నగర జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలి హైదరాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎడ తీరని కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రామచంద్రపురం డివిజన్ లో ఉన్న పలు లోతట్టు ప్రాంతాలలో సీసీ రోడ్ లేక,మట్టి రోడ్లలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక చాల ఇబ్బంది పడుతూ ఎంతో మంది గాయాలపాలయ్యారు అని కమీషనర్ వివరించి,సీసీ రోడ్ కొరకు నిధులు మంజూరు చెయ్యమని రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ వినతపత్రం ఇవ్వడం జరిగింది.కమీషనర్ సానుకూలంగా స్పందించి,వెంటనే నిధులు మంజూరు చేస్తా అని అలాగే మీ డివిషన్లో అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద పనుల కొరకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

## రామచంద్రపురంలో పర్యటించిన ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి





రామచంద్రపురం : పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో భారీ వర్షంతో వచ్చిన వరదతో ఇంటి ప్రహరీ గోడ కొట్టుకపోవడాన్ని స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, లిపటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు...లి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇప్పటికే అత్యవసర రక్షణ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులను లేదా జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని కోరారు. రామచంద్రపురం పట్టణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకైతే ఇటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. హాజరైన స్థానిక నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్, ప్రమోద్, బల్దియా డిసి సురేష్, అధికారులు తదితరులు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్ట రెడ్డి స్వగృహంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్యలో లేనందుకు ఎంతగానో బాధగా ఉంది మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మనం ఎప్పుడు మర్చిపోలేము ఆయన ఇచ్చిన ఎన్నో పథకాలు ఎంతోమంది పేద ప్రజలకు మరియు రైతులకు ఏంతగానో ఉపయోగపడ్డాయి వారు చేసిన దాంట్లో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ మరియు దేశంలోనే మొట్టమొదటగా ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత వైయస్సార్ కే దక్కుతుంది మరియు ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి వైయస్సార్ అలాగే రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కూడా వైయస్సార్ కి దక్కుతుంది అన్నారు ఆయన మన మధ్యలో లేకున్నా వారు చేసిన సేవలు మాత్రం మనం ఎప్పుడు మర్చిపోలేము అని ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ కౌన్సిలర్లు హనుమ%శీ%డ్లు రామకృష్ణ సద్దాం నర్సింలు వివేకానంద మాజిద్ మండల అధ్యక్షులు తాహేర్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ముంతాజ్ సెట్ శంకర్ ముదిరాజ్ సంగమేశ్వర్ సెట్ పెరుమాళ్ గౌడ్ దిల్ దర్ ఖాన్ గంగా రెడ్డి అర్జున్ ఆశం అలి శంకర్ నాయక్ సత్యం సెట్ సంగ్రమ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగ్రామ్ మహారాజు చేతుల మీదుగా భవాని మాత దీక్షలు



నిజాంపేట్ మెజర్ న్యూస్ : నిజాంపేట్ మండల్ బాచుపల్లి గ్రామ పరిధిలోని బల్కంచెల్కా తాండా (భక్తీ ధమం) గ్రామ పంచాయితీ లో గల శ్రీ శ్రీ జ్వాలా ముఖి భవాని మాత ఆలయం శ్రీ సేవలల్ మహారాజ్ దేవాలయంలో ఆలయ వ్యవస్థాపుకులు కిషన్ గారి ఆధ్వర్యంలో 73 మంది శ్రీ భవాని మాత 41 రోజుల మల దరణ శ్రీ శ్రీ సంత్ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠది పతీ గారిచే ఆదివారం మల ధారణ జేశారు పవిత్రమైన ఆలయంలో 41 రోజుల పాటుగా భక్తి శ్రద్ధలతో అమ్మవారి దీక్ష చేపట్టినరు సాధు సంతులు చేసే నియమనిబంధనలు ప్రకారం భక్తితో చేసే కర్యమే మల ధరణగా మరియు మన ధర్మాన్ని కాపాడుకొనే దిశగా ముందుకు సాగాలన్నారు వీరిలో ముఖ్యులు కిషన్ నాయక్ రాములు టీచర్ మన్మోహన్ శంకర్ గోపాల్ రప్సింగ్ జల్సింగ్ కిషన్ గోపాల్ చందర్ సవైసింగ్ శంకర్ భవాని మత మలదరులు వారి వారి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అద్యర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమములో వాజిద్, అరుణ్ గౌడ్ జాషువా, బాబుగౌడ్, మురళి, శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి,,శ్రీనివాస్, బాల్రాజ్,మహేష్,లడ్డు శ్రీను,తూర్పుశ్రీను,సురేష్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాచేపల్లిలో ఇనుప విద్యుత్ స్తంభాలకు షాక్

### కంచెలుగా కట్టెలు ఏర్పాటుచేసిన విద్యుత్ అధికారి

### ఇనుప విద్యుత్ స్తంభాలను మార్చాలన్న గ్రామస్తులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామ పంచాయతిలో ఇనుప విద్యుత్ స్తంభాలకు షాక్ కొడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి ఇనుప స్తంభాల నుంచి షాక్ వస్తుందని గ్రామస్తులు అన్నారు గ్రామంలో ఇనుప విద్యుత్ స్తంభాలు చాలా ఉన్నాయన్నారు ఈ విషయం గ్రామ యువకుడు పి శ్రీకాంత్ స్థానిక ఎమ్మెల్యే కు విన్నవించగా సానుకూలంగా స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యలను బాగు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు కాగా గ్రామంలో పనిచేసే విద్యుత్ అధికారి జనం షాక్ కొట్టి ఇనుప విద్యుత్ స్తంభం చుట్టూ కంచెలుగా కట్టెలను ఏర్పాటు చేశారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలక విజ్ఞప్తి గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా రైతు సోదరులు ఎవరు గ్రామ చివర్లో ఉన్నటువంటి వాగులు చెరువులు దగ్గరకి వెళ్లవద్దని మనవి అదే విధంగా పాడుబడ్డ పాత ఇళ్లలో ఎవరైనా ఉంటే వారికి ఉండడానికి అన్ని సౌకర్యాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేస్తారు కాబట్టి వారిని సంప్రదించవలసిందిగా మనవి అందరూ ఈ రెండు మూడు రోజులు భారీ వర్షాలకు అత్యవసరం అనుకుంటే తప్ప బయటకు రావద్దని మరి మరి విజ్ఞప్తి చేస్తున్నాను ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగల్ పెట్ కి చెందిన లబ్ధిదారులకు ఆదివారం కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.